@netifocusnews @focustv www.netifocusnews.com
TS-18-0006625
FOCUS TELUGU TV
అనునిత్యం - ప్రజాపక్షం
# నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
COMPLIMENTARY COPY
ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | ఆదివారం 10, డిసెంబర్ 2023 | పేజీలు: 04



# కొలువుదీరిన మూడో శాసన సభ

## ప్రమాణం చేసిన 101 మంది ఎమ్మెల్యేలు

పొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ ఓవైసీ

ఎమ్మెల్యేలతో ప్రమాణ స్వీకారం చేయించిన స్పీకర్

మొదటగా సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులు ప్రమాణం

- కాంగ్రెస్ నుంచి 61 మంది ఎమ్మెల్యేలు ప్రమాణం
- బీఆర్ఎస్ నుంచి 32 మంది,ఎంఐఎం నుంచి ఆరుగురు, సీపీఐ నుంచిఒక్కరు
- ఈనెల 14 నుంచి ప్రారంభం కానున్న సమావేశాలు

2



## ప్రమాణానికి ఉత్తమ్, కోమటిరెడ్డిలు దూరం

ఎంపి పదవికి రాజీనామా చేయకపోవడమే కారణం

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్9: తెలంగాణ అసెంబ్లీలో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలంతా ప్ర మాణ స్వీకారం చేశారు. మిగతా 2లో..



## వాకర్ సహాయంతో నడిచిన మాజీ సిఎం కెసిఆర్

- సంపూర్ణంగా కోలుకోవడానికి 6-8 వారాల సమయం పడుతుందని వైద్యుల వెల్లడి

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్9: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు తుంటి ఎముక మార్పిడి శస్త్రచికిత్స విజయవంతమైన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన సోమాజిగూడలోని యశోద ఆస్పత్రిలో వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. గాయం నుంచి క్రమంగా కోలుకుంటున్నారు. శస్త్రచికిత్స తర్వాత కేసీఆర్‌ను వైద్యులు తొలిసారి నడిపించారు. వైద్యుల సూచనల మేరకు వాకర్ సాయంతో బీఆర్ఎస్ అధినేత మెల్లగా అడుగులు వేశారు. ఇందుకు సంబంధించిన వీడియోని బీఆర్ఎస్ పార్టీ ఎక్స్ వేదికగా షేర్ చేసింది. ఇది చూసిన నెటిజన్లు, పలు వురు రాజకీయ ప్రముఖులు కేసీఆర్ త్వరగా కోలుకొని ప్రజా సేవలోకి రావాలని కాంక్షిస్తున్నారు. శస్త్రచికిత్స తర్వాత కేసీఆర్ ఆరోగ్యం మెరుగుపడిందని యశోద వైద్యులు తెలిపారు. త్వరితగతిన కోలుకునేందుకు అను కూలంగా కేసీఆర్ శరీరం సహకరిస్తోందని మిగతా 2లో..



## రైతుబంధుపై స్పష్టత ఇవ్వండి

- ఎప్పటిలోగా జమచేస్తారో చెప్పండి
- అప్పుడే విమర్శలు మొదలు పెట్టిన హరీష్ రావు

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్9: అధికారం పక్షమైనా.. ప్రతిపక్షమైనా ఎప్పటికీ తాము ప్రజల పక్షాన నిలబడుతామని మాజీ మంత్రి హరీశ్ రావు తేల్చిచెప్పారు. అధికారంలోకి వచ్చాక డిసెంబర్ 9వ తేదీన రైతు బంధు కింద రూ. 15 వేలు ఇస్తామని చెప్పారని..రైతుబంధు ఎప్పుడు ఇస్తారో చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. అసెంబ్లీలోని మీడియా పాయింట్ వద్ద హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్యేలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూనే రైతుబంధుపై ప్రశ్నలు వేశారు..రైతాంగం అంతా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం కోసం వేచిచూస్తోందని తెలిపారు. వడ్లు అమ్ముకోకండి.. తాము బోనస్‌తో వడ్లు కొనుగోలు చేస్తామని కాంగ్రెస్ నేతలు ఎన్నికల ప్రచారంలో చెప్పారు. అధికారంలోకి వచ్చారు.. మిగతా 2లో..



## ఎవరెన్ని విమర్శలు చేసినా బిజెపిదే భవిష్యత్

పార్లమెంటులో క్లీన్ స్వీప్ చేస్తాం: ఈటెల

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్9: ఎన్ని విమర్శలు వచ్చినా, తప్పుడు ప్రచారం చేసినా బీజేపీకి ప్రజలు ఎనిమిది సీట్లు కట్టబెట్టారని ఆ పార్టీ నేత ఈటల రాజేందర్ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీకీ ఓట్లు సీట్లు పెంచేందుకు కృషి చేసిన బీజేపీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలు తమపై నమ్మకాన్ని విశ్వాసాన్ని పెంచుకున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో గతంలో మిగతా 2లో..



## మాజీమంత్రి తలసాని ఓఎస్‌డి నిర్వాకం

- కీలక ఫైళ్లను ఎత్తుకెళ్లిన అధికారి
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్9): మాసబ్‌ట్యాంక్ పశుసంవర్ధక శాఖలో కీలక ఫైళ్లు అదృశ్యం అయ్యాయి. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఓఎస్డీ కల్యాణ్ ఆఫీస్‌లో ఇవి మాయం అయినట్లు తెలుస్తోంది. మిగతా 2లో..



## నేడు ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు

- అమాత్యుల హోదాలో తొలిసారి రాక
- భారీగా స్వాగత ఏర్పాట్లలో కాంగ్రెస్ నేతలు

నేటి ఫోకస్ న్యూస్, ఖమ్మం-డిసెంబర్9: అమాత్య హోదాలో తొలిసారి...- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మరో మంత్రి తుమ్మలతో కలిసి ఖమ్మంలో పర్యటించనున్నారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి మిగతా 2లో..



## ఎమ్మెల్సీ పదవులకు రాజీనామాలు..

కడియం, పల్లా, కౌశిక్ రెడ్డిల రాజీనామాలు ఆమోదం

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్9: ఎమ్మెల్సీ పదవులకు బిఆర్ఎస్ పార్టీ నేతలు పల్లా రాజేశ్వర్ రెడ్డి , కడియం శ్రీహరి, పాడి కౌశిక్ రెడ్డి శనివారం రాజీనామా చేశారు. తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని ఛైర్మన్ ఛాంబర్‌లో కలిసి తమ రాజీనామా లేఖలను అందజేశారు. మిగతా 2లో..

## ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి

- సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా 6 గ్యారెంటీల్లో రెండు ప్రారంభం
- ఆనందం వ్యక్తం చేస్తున్న మహిళలు
- రెండో పథకంగా ఆరోగ్య శ్రీ ప్రారంభం



నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్9: మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని సీఎం రేవంత్, మంత్రులు, ప్రొటెం స్పీకర్ ప్రారంభించారు. శాసన సభ ఆవరణలో మహాలక్ష్మి, చేయూత పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. మహిళలు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ నుంచి ఎక్కడకి అయినా బస్సుల్లో ఇక నుంచి ఉచితంగా ప్రయాణం చేయవచ్చు. ఎక్స్‌ప్రెస్, ఆర్డినరీలలో ఉచితం. అసెంబ్లీ ఆవరణలో మూడు బస్‌లను ప్రారంభించారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని సైతం సీఎం రేవంత్ ప్రారంభించారు. ఇదే సందర్భంలో వరల్డ్ ఛాంపియన్, కామన్వెల్త్ మిగతా 2లో..

నిత్య నూతనంగా వెలువడుతూ..
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
సంచలన వార్తా కథనాలతో నిత్యం విశేష పాఠకాదరణ పొందుతున్న, నేటి ఫోకస్ న్యూస్ డిజిటల్ తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారిగా, నియోజకవర్గాల వారిగా, మండలాల వారిగా,
మండలాల వారిగా బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు
ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.
9848488596
FOCUS TV TELUGU



## సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలు

**నేటి ఫోకస్ న్యూస్, రామకృష్ణాపూర్-డిసెంబర్ 9:**

రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ వద్ద ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు ఆధ్వర్యంలో సోనియా గాంధీ 77 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోనియా గాంధీ జన్మదినం రోజున కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో 2 అమలు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు తెలంగాణలో దొరల పాలన పోయి ప్రజా పాలన వచ్చిందన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను అర్హులైన ప్రజలందరికీ అందేలా చూస్తామన్నారు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించడం తెలంగాణ ప్రజలు ఇచ్చినటువంటి విలువైన బహుమతన్నారు పార్టీ అభివృద్ధి కోసం, పార్టీ గెలుపు కోసం పదేళ్ల నుంచి కష్టనష్టాలను అనుభవించిన కార్యకర్తలను కడుపులో పెట్టుకొని చూసుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నంటీ రఘునాథ్ రెడ్డి , మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొపతి రాజయ్య, అబ్దుల్ అజీజ్ ,శ్యామ్ గౌడ్, యాకూబ్ ఆలీ,మహంకాళి శ్రీనివాస్ , పలిగిరి కనకరాజు , మెట్ట సుధాకర్ ,ఆకుల రాజన్న ,కొట్టే రాజన్న ,బత్తుల వేణు , కనకం వెంక్కటేశ్వర్లు , బుస్సా సదానందం , నక్క శ్రీనివాస్,రేశవేని మల్లేష్ ,బింగి శివ కిరణ్ ,ఎర్రబెల్లి రాజేష్ ,సత్యపాల్ ,కళ్యాణ్, మల్లేష్ ,కుమార్,రాజయ్య,రవి కల్పన,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు

## వాకర్ సహాయంతో నడిచిన మాజీ సిఎం కెసిఆర్

(మొదటి పేజీ తరువాయి)

మానసికంగా కూడా కేసీఆర్ దృఢంగా ఉన్నారన్నారు. మరో రెండు మూడు రోజుల్లో ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉందని తెలిపారు. కాగా, కేసీఆర్ ఎర్రవల్లిలోని తన నివాసంలో గురువారం రాత్రి కాలు జారిపడ్డారు. దీంతో కుటుంబసభ్యులు హుటాహుటిన ఆయనను సోమాజిగూడలోని యశోద దవాఖానకు తరలించారు. వైద్యులు సీటీ స్కాన్ సహా అనేక రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. కేసీఆర్ ఎడమ కాలి తుంటి భాగంలో ఫ్రాక్చర్ అయినట్టు గుర్తించారు. ఈ మేరకు వైద్యులు హెల్త్ బులెటిన్ విడుదల చేశారు. సాయంత్రం కేసీఆర్‌కు తుంటి ఎముక మార్పిడి శస్త్ర చికిత్స నిర్వహించారు. శస్త్ర చికిత్స అనంతరం కేసీఆర్ సంపూర్ణంగా కోలుకోవడానికి 6-8 వారాల సమయం పడుతుందని వెల్లడించారు. కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నదని తెలిపారు.

## రైతుబంధుపై స్పష్టత ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)

రూ. 500 బోనస్‌తో వడ్లు ఎప్పుడు కొంటారో చెప్పాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా మిగ్‌జాం తుపాను కారణంగా కొన్ని చోట్ల వడ్లు తడిశాయని, అలాంటి రైతులను ఆదుకోవాలని హరీశ్‌రావు కోరారు. ప్రభుత్వం నుంచి కొంత స్పష్టత కావాలని.. విమర్శలు చేయడానికి తాము రాలేదన్నారు. వ్యవసాయ పెట్టుబడిపైన ఇప్పటి వరకు స్పష్టత ఇవ్వలేదన్నారు. ఓ వైపు వర్షాలు పడుతున్నాయని.. బోనస్ యెప్పుడు ఇస్తారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుబంధు రూ.15 వేలు ఇస్తామని చెప్పారని.. డిసెంబర్ 9న ఇస్తామని చెప్పింది కానీ ఇవ్వటం లేదని అన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు నవంబర్ చివరి వారం డిసెంబర్ మొదటి వారంలో వేశామని గుర్తుచేశారు. కానీ ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చే రైతుభరోసా ఎప్పటిలోగా ఇస్తారో స్పష్టత ఇవ్వాలన్నారు. యాసంగి పంట వేసే సమయం వచ్చిందని.. దీనిపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలన్నారు. డిసెంబర్ 9 వచ్చినా ప్రభుత్వం నుంచి స్పందన లేదని హరీష్‌రావు నిలదీశారు.

## ఎవరెన్ని విమర్శలు చేసినా బిజెపిదే భవిష్యత్

(మొదటి పేజీ తరువాయి)

నాలుగు స్థానాలు గెలిపించారని.. తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ స్వీప్ చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీనే అని నిరూపించారన్నారు. మోడీ గత తొమ్మిది సంవత్సరాల పాటు భద్రత, భరోసానే కాదు ప్రపంచవ్యాప్తంగా దేశ గొప్పతనాన్ని చాటిన వ్యక్తి అని కొనియాడారు. కరోనాను తట్టుకుని ఆర్థిక పురోగతి సాధిస్తున్న దేశం భారత్ దేశం అని చెప్పుకొచ్చారు. భారతదేశం చుట్టూ ఉన్న దేశాలు ఆర్థికంగా చితికిపోతున్నాయని.. వాటిని ఆదుకున్న వ్యక్తి ప్రధాని మోడీ అని అన్నారు. మోడీ వచ్చిన తర్వాత కాశ్మీర్ వంటి ప్రాంతాల్లో కాల్పులు తగ్గిపోయాయన్నారు. భారతదేశం బార్డర్‌లో ఇంచు స్థలం కూడా కబ్జా కాకుండా జెండాలు పాతిన వ్యక్తి మోడీ అని కొనియాడారు. రాజస్థాన్, మధ్య ప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్‌లలో బీజేపీ సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ విజయాన్ని ఆస్వాదిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నేతలు మిగతా రాష్ట్రాల్లో ఈవీఎంలు ట్యాంపర్ అవుతున్నాయని ఆరోపిస్తున్నారన్నారు. రేపు పార్లమెంట్‌లో 400 స్థానాలు గెలవడమే లక్ష్యంగా మోడీ పని చేస్తున్నారని తెలిపారు. అయోధ్యలో అందరినీ ఒప్పించి రామాలయం కట్టిస్తున్న వ్యక్తి మోడీ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మోడీకే ఓటేస్తామని ప్రజలు చెబుతున్నారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పూర్తిగా కేంద్ర ప్రభుత్వం నిధులతో చేస్తున్నవే అని చెప్పుకొచ్చారు. పేదలకు సొంతింటి కళ నెరవేర్చే బాధ్యత కేంద్ర ప్రభుత్వం తీసుకుంటుందని ఈటల రాజేందర్ వెల్లడించారు.

## ఎమ్మెల్సీ పదవులకు రాజీనామాలు

(మొదటి పేజీ తరువాయి)

సుఖేందర్ రెడ్డి వీరి రాజీనామాలకు ఆమోదం తెలిపారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా గెలుపొందిన కారణంగా తమ ఎమ్మెల్సీ పదవులకు వారు రాజీనామా చేశారు. నిబంధనల ప్రకారం 15 రోజులలోపు ఏదో ఒక సభ్యత్వానికి రాజీనామా చేయాలి. ఖాళీ అయిన స్థానానికి ఎన్నికల కమిషన్ ఆరు మాసాల లోపు ఎన్నికలు నిర్వహిస్తుంది. ఈ నేపథ్యంలో శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని కలిసి ఎమ్మెల్సీలుగా రాజీనామా చేస్తున్నట్లు లేఖలు అందజేశారు.

## ప్రమాణానికి ఉత్తమ్, కోమటిరెడ్డిలు దూరం

(మొదటి పేజీ తరువాయి)

ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ 100 మంది ఎమ్మెల్యేల చేత ప్రమాణం చేయించారు. కొంత మంది ఎమ్మెల్యేలు ప్రమాణం చేయలేదు. ఆయా కారణాల చేత ఎమ్మెల్యేలు ప్రమాణస్వీకారానికి హాజరు కాలేకపోయారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఇంకా తమ ఎంపీ పదవులకు రాజీనామా చేయలేదు. దీంతో వారు ఎమ్మెల్యేలుగా ప్రమాణస్వీకారం చేయలేదు. ఇక మాజీ సీఎం కేసీఆర్ గాయం కారణంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. దీంతో వారు అసెంబ్లీకి రాలేదు. మాజీ మంత్రి కేటీఆర్ కూడా ఆస్పత్రిలో కేసీఆర్ దగ్గరే ఉండిపోవడంతో ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయలేక పోయారు. బీఆర్ఎస్ నుంచి కడియం శ్రీహరి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, పద్మారావు గౌడ్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి కూడా ఎమ్మెల్యేలుగా ప్రమాణం చేయలేదు. బీజేపీ ఎమ్మెల్యేలు అయితే అసెంబ్లీకే దుమ్మా కొట్టారు. ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ ఉంటే అసెంబ్లీకి రామని.. ప్రమాణం చేయమని గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రకటించారు. దీంతో బీజేపీకి చెందిన 8 మంది ఎమ్మెల్యేలు శాసనసభకు రాలేదు. ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారం పూర్తికాగానే అసెంబ్లీని ఈనెల 14కు ప్రొటెం స్పీకర్ వాయిదా వేశారు. సోమవారం రోజు స్పీకర్ ఎన్నిక కోసం బులెటిన్ విడుదల కానుంది. స్పీకర్ నామినేషన్ల కోసం రెండు రోజుల గడువు విధించింది. ఈనెల 14న గురువారం తిరిగి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవుతాయి. 15 న గురువారం రోజు స్పీకర్ ఎన్నిక జరగనుంది. 16న శుక్రవారం రోజు అసెంబ్లీ, మండలి జాయింట్ సెషన్ సమావేశం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ ప్రసంగించనున్నారు. శనివారం రోజు గవర్నర్ స్పీచ్‌కు ధన్యవాదాల తీర్మానం జరగనుంది. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రిప్లై ఇవ్వనున్నారు. స్పీకర్ రేసులో కాంగ్రెస్ నుంచి గడ్డం ప్రసాద్ కుమార్ ముందు వరుసలో ఉన్నారు.

# కొలువుదీరిన మూడో శాసన సభ

- ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ ఓవైసీ
- ఎమ్మెల్యేలతో ప్రమాణ స్వీకారం చేయించిన స్పీకర్
- మొదటగా సీఎం రేవంత్ తరువాత మంత్రులు ప్రమాణం
- కాంగ్రెస్ నుంచి 61 మంది ఎమ్మెల్యేలు ప్రమాణం
- బీఆర్ఎస్ నుంచి 32 మంది,ఎంఐఎం నుంచి ఆరుగురు
- సీపీఐ నుంచి ఒక్కరు మొత్తం 101 మంది ప్రమాణం చేశారు
- ఈనెల 14 నుంచి ప్రారంభం కానున్న సమావేశాలు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్:**

తెలంగాణ మూడో అసెంబ్లీ కొలువుదీరింది. శనివారం ఉదయం 11 గంటలకు శాసనసభ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఓవైసీ.. ఎమ్మెల్యేల చేత ప్రమాణస్వీకారం చేయించారు. మొదట సీఎం రేవంత్ రెడ్డి, ఆ తర్వాత మంత్రులు భట్టి విక్రమార్క, సీతక్క, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు ప్రమాణం చేశారు. అనంతరం ఎమ్మెల్యేలు ప్రమాణస్వీకారం చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు 61 మంది, బీఆర్ఎస్ నుంచి 32 మంది, ఎంఐఎం నుంచి ఆరుగురు, సీపీఐ నుంచి ఒకరు ఎమ్మెల్యేగా ప్రమాణం చేశారు. ప్రొటెం స్పీకర్‌తో కలిపి మొత్తం 101 మంది ప్రమాణం చేశారు.

**ప్రమాణం చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వీరే..**

రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, సీతక్క, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, చిట్టెం పర్ణికా రెడ్డి, మట్టా రాగమయి, పద్మావతి రెడ్డి, యశస్విని రెడ్డి, ఆది శ్రీనివాస్, ఆది నారాయణ, ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్, అనిరుధ్ రెడ్డి, మనోహర్ రెడ్డి, బాలు నాయక్ నేనావత్, చిక్కుడు వంశీకృష్ణ, విజయ రమణారావు, దొంతి మాధవరెడ్డి, గడ్డం ప్రసాద్ కుమార్, గడ్డం వినోద్, గండ్ర సత్యనారాయణ రావు, మధుసూదన్ రెడ్డి, బీర్ల ఐలయ్య, రామ్‌చందర్ నాయక్, కేఆర్ నాగరాజు, కే శంకరయ్య, కసిరెడ్డి నారాయణరెడ్డి, కవ్వంపల్లి సత్యనారాయణ, ప్రేమ్ సాగర్ రావు, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కోరం కనకయ్య, రాజేశ్ రెడ్డి, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జయవీర్ రెడ్డి, లక్ష్మీకాంతారావు, మదన్ మోహన్ రావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, మల్ రెడ్డి రంగారెడ్డి, మందుల సామేల్, మేడిపల్లి సత్యం, తుడి మేఘారెడ్డి, మురళీ నాయక్ భుక్యా, మైనంపల్లి రోహిత్, నాయిని రాజేందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, పటోళ్ల సంజీవ్ రెడ్డి, పాయం వెంకటేశ్వర్లు, రాందాస్ మాలోత్, రేవూరి ప్రకాశ్ రెడ్డి, రేకులపల్లి భూపతి రెడ్డి, టీ రామ్మోహన్ రెడ్డి, వాకిటి శ్రీహరి, వెడ్మ బొజ్జు, వేముల వీరేశం, గడ్డం వివేక్, యెన్నం శ్రీనివాస్ రెడ్డి.

**బీఆర్ఎస్ నుంచి ప్రమాణం చేసింది వీరే..**

కోవా లక్ష్మి, లాస్య నందిత, పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, అనిల్ జాదవ్, అరికెపూడి గాంధీ, బండారి లక్ష్మారెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, చామకూర మల్లారెడ్డి, చింతా ప్రభాకర్, దానం నాగేందర్, సుధీర్ రెడ్డి, గంగుల కమలాకర్, గూడెం మహిపాల్ రెడ్డి, జగదీశ్ రెడ్డి, కేపీ వివేకానంద, కాలే యాదయ్య, కాలేరు వెంకటేశ్, కల్వకుంట్ల సంజయ్, మాణిక్ రావు, మాధవరం కృష్ణారావు, మాగంటి గోపీనాథ్, మర్రి రాజశేఖర్ రెడ్డి, ముఠా గోపాల్, ప్రశాంత్ రెడ్డి, డాక్టర్ సంజయ్, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ప్రకాశ్ గౌడ్, తలసాని శ్రీనివాస్ యాదవ్, తెల్లం వెంకట్రావ్, హరీశ్‌రావు, విజయుడు.

**ఎంఐఎం నుంచి ఆరుగురు ప్రమాణం**

అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, జాఫర్ హుస్సేన్, కౌసర్ మెయినుద్దీన్, జుల్ఫికర్ అలీ, మహ్మద్ మాజీద్ హుస్సేన్, మహ్మద్ మొబిన్.

**సీఐపీ నుంచి ఒకరు**

కూనంనేని సాంబశివరావు

## మాజీమంత్రి తలసాని ఓఎస్‌డి నిర్వాకం

(మొదటి పేజీ తరువాయి)

ఓఎస్డీ కల్యాణ్, ఆపరేటర్ మోహన్ ఎలిజ, వెంకటేష్, ప్రశాంత్‌పై అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కిటికీ గ్రిల్స్ తొలగించి ఫైళ్లు ఎత్తుకెళ్లినట్లు సీసీ కెమెరాలో దృశ్యాలు రికార్డు అయ్యాయి. కాగా కార్యాలయంలో ముఖ్యమైన్గ ÷ల్స్ ఎత్తుకెళ్లినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం నాడే ఇవి మాయం అయినట్లు అధికారులు గుర్తించారు. ఆఫీస్‌లో చెల్లాచెదురుగా ఫైళ్లు పడి ఉండడం అందులో ముఖ్యమైన్గ ÷ళ్లు లేకపోవడంతో అక్కడి అధికారులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సెంట్రల్ జోన్ డీసీపీ శ్రీనివాస్ బృందం రంగంలోకి దిగింది. కార్యాలయంలో ఉన్న సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే ఘటనాస్థలంలో డీసీపీ శ్రీనివాస్‌కి కొన్ని ఆధారాలు సేకరించినట్లు సమాచారం. ఈ ఆధారాలతో డైరెక్టర్‌ను డీసీపీ శ్రీనివాస్ ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఫైల్స్ మాయంపై ఎలాంటి సమాచారం లేదని డైరెక్టర్ తెలిపారు. ఫైల్స్ అదృశ్యంపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నామని డీసీపీ శ్రీనివాస్ పేర్కొన్నారు.

## నేడు ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు

(మొదటి పేజీ తరువాయి)

పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. మంత్రి హోదాలో తొలిసారి ఉమ్మడి జిల్లా పర్యటనకు వస్తున్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి రానున్నారు. జిల్లా సరిహద్దు కూసుమంచి మండలం నాయకన్ గూడెం వద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ ముగ్గురితో పాటు ఉభయజిల్లాల కాంగ్రెస్ ఎంఎల్ఏలు కూడా వెంట ఉండనున్నారు. ఈ సందర్భంగా ఖమ్మం, కొత్తగూడెం, భద్రాచలం నియోజక వర్గాల్లో వీరి పర్యటన కొనసాగుతుంది. ఈ పర్యటనను విజయవంతం చేయాలని పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను, అభిమానులను కోరారు.

# ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

గోల్డ్ మెడలిస్ట్, బాక్సర్ నిఖత్ జరీన్‌కు పారిస్ ఒలింపిక్స్ సన్నద్ధత కోసం రూ.2 కోట్ల చెక్‌ను రేవంత్ అందించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. ఈరోజు తెలంగాణ ప్రజలకు పండగరోజన్నారు. 2009, డిసెంబర్ 9న తెలంగాణ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. తెలంగాణ తల్లి అంటే సోనియమ్మ రూపం కనిపిస్తుందన్నారు. తనది తెలంగాణ అని చెప్పుకునే అవకాశం మనకు సోనియమ్మ ఇచ్చారని రేవంత్ కొనియాడారు. తెలంగాణ ప్రజల కోసం సోనియమ్మ ఆరు గ్యారంటీలను ఇచ్చారన్నారు. ఇవాళ ఆరు గ్యారంటీలలో రెండు గ్యారంటీలను అమలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుందన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10లక్షల వరకు ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తామ న్నారు. మహిళలు ఈరోజు నుంచి రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించ వచ్చన్నారు. ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణను సంక్షేమ రాజ్యంగా మారుస్తామని రేవంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ, మంత్రులు, ఎమ్మెల్యేలు, సీఎస్ శాంతి కుమారి, ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. అసెంబ్లీ ఆవరణ నుంచి ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం వరకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు.

# నలుగురు సిఎంల వద్ద పనిచేసిన అనుభవం

**అందరిలో సీనియర్‌గా తుమ్మల రికార్డు**
**తొలిసారి డిప్యూటి సిఎంగా భట్టి**
**గతంలోనూ ఐటిశాఖను నిర్వహించిన శ్రీధర్ బాబు**

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్9:**

కాంగ్రెస్‌లో ఉపముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన మల్లు భట్టి విక్రమార్క తొలిసారి కేబినేట్‌లో చేరారు. ఇక రేవంత్ నేరుగా సిఎంగా పదవిని అంకరించారు. అన్నింటికి మించి తుమ్మల నాగేశ్వర రావు పలువురు సిఎంలతో పనిచేసిన అనుభం ఉన్న నేతగా, సీనియర్‌గా ముందు వరసలో ఉంటారు. భట్టి విక్రమార్కకు... తొలిసారిగా మంత్రి పదవి దక్కింది. 2009లో తొలిసారిగా మధిర నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2014, 2018 ఎన్నికల్లోనూ మధిర నుంచి గెలిచి హ్యాట్రిక్ సాధించారు. ఇప్పుడు 2023లోనూ మధిర ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఇక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2009 నుంచి 2011 వరకు చీఫ్ విప్‌గా పనిచేశారు భట్టి విక్రమార్క. 2011 నుంచి 2014 వరకు డిప్యూటీ స్పీకర్‌గా వ్యవహరించారు. 2018 నుంచి తెలంగాణ అసెంబ్లీలో సీఎల్పీ నేతగా పనిచేశారు. 2023లో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో డిప్యూటీ సీఎంతోపాటు తొలిసారి మంత్రి పదవి చేపట్టారు. ఆర్థిక శాఖతోపాటు విద్యుత్ శాఖను భట్టికి కేటాయించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. ఆర్థిక శాఖ మంత్రిగా హరీష్‌రావు ఉండగా.. విద్యుత్ శాఖ మంత్రిగా జగదీశ్‌రెడ్డి పనిచేశారు. 2014లో టీఆర్ఎస్ ప్రభుత్వంలో కడియం శ్రీహరి, మహమద్ అలీ డిప్యూటీ సీఎంగా ఉన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఆర్థిక శాఖతోపాటు విద్యుత్ శాఖను కూడా కేటాయించారు. తుమ్మల నాగేశ్వరరావు... ఎన్టీఆర్, చంద్రబాబు, కేసీఆర్ కేబినెట్‌లో మంత్రిగా పనిచేశారు. ఉమ్మడి ఏపీలో చిన్ననీటి పారుదల శాఖ, ప్రొహిబిషన్, భారీ, మధ్యతరహా నీటి పారుదలశాఖ, ఎక్సైజ్, ఆర్అండ్‌బీ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2014లో కేసీఆర్ కేబినెట్‌లో ఆర్అండ్‌బీ శాఖ మంత్రిగా పనిచేశారు. ఇప్పుడు రేవంత్‌రెడ్డి కేబినెట్‌లో... వ్యవసాయ, మార్కెటింగ్, కోఆపరేషన్, చేనేత శాఖలను తుమ్మలకు కేటాయించారు. 2014లో వ్యవసాయ సహకార శాఖ మంత్రిగా పోచారం శ్రీనివాస్‌రెడ్డి, 2018లో వ్యవసాయ సహకార శాఖ మంత్రిగా సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పనిచేశారు. 1983లో తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన తుమ్మల నాగేశ్వరరావు ఎన్టీఆర్ కేబినెట్‌లో చిన్న నీటిపారుదల శాఖ మంత్రిగా పని చేశారు. 1995లో మరోసారి చిన్న నీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్నారు. 1996లో భారీ నీటి పారుదల శాఖ మంత్రిగా చేశారు. 1999లో ఎక్సైజ్ శాఖ మంత్రి అయ్యారు. 2001లో రోడ్లు భవనాల శాఖ మంత్రి వర్క్ చేశారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డికి నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ ఇచ్చారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి రోడ్లు, భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ శాఖను కేటాయించారు. దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ఐటీ, ఇండస్ట్రీస్, అసెంబ్లీ వ్యవహారాలు శాఖ, తుమ్మల నాగేశ్వరరావుకు వ్యవసాయ, మార్కెటింగ్, కోఆపరేషన్, చేనేత శాఖలు, జూపల్లి కృష్ణారావుకు ఎక్సైజ్, టూరిజం, కల్చర్ అండ్ ఆర్కియాలజీ శాఖలు, దామోదర రాజనర్సింహకు వైద్య, ఆరోగ్యశాఖ కేటాయించారు. అలాగే.. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారా శాఖ ఇచ్చారు. పొన్నం ప్రభాకర్‌కు రవాణా, బీసీ సంక్షేమ శాఖ, సీతక్కకు పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్, మహిళా శిశు సంక్షేమ శాఖలు ఇచ్చారు. కొండాసురేఖకు అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ ఇచ్చారు. కీలకమైన హోంశాఖ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్, సాధారణ పరిపాలనతోపాటు కేటాయింపులు జరపని అన్ని శాఖలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దగ్గరే ఉన్నాయి. కోమటిరెడ్డి వెంకటరెడ్డి... 2004లో సీఎం వైఎస్ రాజశేఖర్ హయాంలో తొలిసారి మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఐటీ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. 2009లో వైఎస్ఆర్ మరణం తర్వాత సీఎం అయిన రోశయ్య, నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి మంత్రివర్గంలోనూ కోమటిరెడ్డి వెంకటరెడ్డి పని చేశారు. తెలంగాణ ఉద్యమం నేపథ్యంలో 2011లో ఆయన మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఇప్పుడు రేవంత్‌రెడ్డి కేబినెట్‌లో కోమటిరెడ్డి వెంకటరెడ్డి రోడ్లు, భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ శాఖను కేటాయించారు. 2014 టీఆర్ఎస్ ప్రభుత్వంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు పనిచేశారు. 2018 బీఆర్ఎస్ ప్రభుత్వంలో రోడ్లు-భవనాల శాఖ మంత్రిగా వేముల ప్రశాంత్‌రెడ్డి ఉండగా... రెండు కేబినెట్లలోనూ సినిమాటోగ్రఫీ మంత్రిగా తలసాని శ్రీనివాస యాదవ్ పనిచేశారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి... ఉమ్మడి ఏపీలో కిరణ్‌కుమార్‌రెడ్డి కేబినెట్‌లో గృహ నిర్మాణ శాఖ మంత్రిగా పనిచేశారు. ఇప్పుడు రేవంత్‌రెడ్డి కేబినెట్‌లో నీటి పారుదల, పౌరసరఫరాల శాఖను ఉత్తమ్‌కు కేటాయించారు. 2014, 2018లో కేసీఆర్ కేబినెట్‌లో నీటి పారుదల శాఖ మంత్రి హరీష్‌రావు పని చేశారు. 2014లో పౌరసరఫరాల శాఖ మంత్రిగా ఈటల ఉన్నారు. 2018లో సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పౌరసరఫరాల శాఖ బాధ్యతలు చూసుకున్నారు. జూపల్లి కృష్ణారావు.. 2009 నుంచి వైఎస్ రాజశేఖరరెడ్డి, రోశయ్య కేబినెట్‌లలో ఆహార, పౌరసరఫరాలు, తూనికలు, కొలతలు, వినిమయ వ్యవహారాల శాఖల మంత్రిగా, ఆ తర్వాత నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి కేబినెట్‌లో దేవాదాయ, ధర్మాదాయ, వినియోగదారుల వ్యవహారాల శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2014లో కేసీఆర్ కేబినెట్‌లో ముందు ఐటీ, పరిశ్రమలు... ఆ తర్వాత పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా పనిచేశారు. ఇప్పుడు రేవంత్‌రెడ్డి కేబినెట్‌లో... ఎక్సైజ్, టూరిజం, కల్చర్ అండ్ ఆర్కియాలజీ శాఖలు కేటాయించారు. 2014లో ఎక్సైజ్ శాఖ మంత్రిగా టి. పద్మారావు ఉన్నారు. పర్యటక, సాంస్కృతిక శాఖ మంత్రిగా అజ్మీరా చందూలాల్ పనిచేశారు. 2018లో ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రిగా వి.శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు. దుద్దిళ్ల శ్రీధర్‌బాబు... 2009 నుంచి 2014లో వైఎస్ రాజశేఖరరెడ్డి, రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి కేబినెట్‌లలో ఉన్నత విద్యా శాఖ, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖల మంత్రిగా పనిచేశారు. ఇప్పుడు రేవంత్‌రెడ్డి కేబినెట్‌లో... ఐటీ, ఇండస్ట్రీస్, అసెంబ్లీ వ్యవహారాల మంత్రిత్వ శాఖను కేటాయించారు. 2014 నుంచి 2023 వరకు ఐటీ, ఇండస్ట్రీస్ మినిస్టర్‌గా కేటీఆర్ ఉన్నారు. 2014లో అసెంబ్లీ వ్యవహారాల మంత్రిగా హరీష్‌రావు పనిచేశారు. దామోదర్ రాజనర్సింహ... 2006లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కేబినెట్‌లో విద్యాశాఖ మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత రోశయ్య కేబినెట్‌లోనూ పనిచేశారు. 2010 నుంచి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఇప్పుడు రేవంత్‌రెడ్డి కేబినెట్‌లో... వైద్య, ఆరోగ్యశాఖ కేటాయించారు. 2014లో చర్లకోల లక్ష్మారెడ్డికి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా పనిచేశారు. 2018లో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా ఈటల పనిచేశారు. ఈటల బీఆర్ఎస్‌ను వీడటంతో... ఆ శాఖను హరీష్‌రావుకు అప్పగించారు. పొన్నం ప్రభాకర్... 2009 లోక్‌సభ ఎన్నికల్లో కరీంనగర్ ఎంపీగా గెలిచిన పొన్నం... హుస్నాబాద్ నుంచి తొలిసారి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచారు.

# ప్రమాణస్వీకారం చేసిన 99మంది ఎమ్మెల్యేలు

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్9:

తెలంగాణ మూడో అసెంబ్లీ కొలువుదీరింది. శనివారం ఉదయం 11 గంటలకు శాసనసభ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ.. ఎమ్మెల్యేల చేత ప్రమాణస్వీకారం చేయించారు. మొదట సీఎం రేవంత్ రెడ్డి, ఆ తర్వాత మంత్రులు భట్టి విక్రమార్క, సీతక్క, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు ప్రమాణం చేశారు. అనంతరం ఎమ్మెల్యేలు ప్రమాణస్వీకారం చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు 60 మంది, బీఆర్ఎస్ నుంచి 32 మంది, ఎంఐఎం నుంచి ఆరుగురు, సీపీఐ నుంచి ఒకరు ఎమ్మెల్యేగా ప్రమాణం చేశారు.



**ప్రమాణం చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వీరే..**

రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, సీతక్క, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, చిట్టెం పర్ణికా రెడ్డి, మట్టా రాగమయి, పద్మావతి రెడ్డి, యశస్విని రెడ్డి, ఆది శ్రీనివాస్, ఆది నారాయణ, ఆద్లూరి లక్ష్మణ్ కుమార్, అనిరుధ్ రెడ్డి, మనోహర్ రెడ్డి, బాలు నాయక్ నేనావత్, చిక్కుడు వంశీకృష్ణ, విజయ రమణారావు, దొంతి మాధవరెడ్డి, గడ్డం ప్రసాద్ కుమార్, గడ్డం వినోద్, గండ్ర సత్యనారాయణ రావు, మధుసూదన్ రెడ్డి, బీర్ల ఐలయ్య, రామ్‌చందర్ నాయక్, కేఆర్ నాగరాజు, కే శంకరయ్య, కసిరెడ్డి నారాయణరెడ్డి, కవ్వంపల్లి సత్యనారాయణ, ప్రేమ్ సాగర్ రావు, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కోరం కనకయ్య, రాజేశ్ రెడ్డి, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జయవీర్ రెడ్డి, లక్ష్మీకాంతారావు, మదన్ మోహన్ రావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, మల్ రెడ్డి రంగారెడ్డి, మందుల సామేల్, మేడిపల్లి సత్యం, తుడి మేఘారెడ్డి, మురళీ నాయక్ భుక్యా, మైనంపల్లి రోహిత్, నాయిని రాజేందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, పటోళ్ల సంజీవ్ రెడ్డి, పాయం వెంకటేశ్వర్లు, రాందాస్ మాలోత్, రేవూరి ప్రకాశ్ రెడ్డి, రేకులపల్లి భూపతి రెడ్డి, టీ రామ్మోహన్ రెడ్డి, వాకిటి శ్రీహరి, వెడ్మ బొజ్జు, వేముల వీరేశం, గడ్డం వివేక్, యెన్నం శ్రీనివాస్ రెడ్డి.

**బీఆర్ఎస్ నుంచి ప్రమాణం చేసింది వీరే..**

కోవా లక్ష్మి, లాస్య నందిత, పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, అనిల్ జాదవ్, అరికెపూడి గాంధీ, బండారి లక్ష్మారెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, చామకూర మల్లారెడ్డి, చింతా ప్రభాకర్, దానం నాగేందర్, సుధీర్ రెడ్డి, గంగుల కమలాకర్, గూడెం మహిపాల్ రెడ్డి, జగదీశ్ రెడ్డి, కేపీ వివేకానంద, కాలే యాదయ్య, కాలేరు వెంకటేశ్, కల్వకుంట్ల సంజయ్, మాణిక్ రావు, మాధవరం కృష్ణారావు, మాగంటి గోపీనాథ్, మర్రి రాజశేఖర్ రెడ్డి, ముఠా గోపాల్, ప్రశాంత్ రెడ్డి, డాక్టర్ సంజయ్, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ప్రకాశ్ గౌడ్, తలసాని శ్రీనివాస్ యాదవ్, తెల్లం వెంకట్రావ్, హరీశ్‌రావు, విజయుడు.

**ఎంఐఎం నుంచి ఆరుగురు ప్రమాణం**

అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, జాఫర్ హుస్సేన్, కౌసర్ మెయినుద్దీన్, జుల్ఫికర్ అలీ, మహ్మద్ మాజీద్ హుస్సేన్, మహ్మద్ మోబిన్.

**సీపీఐ నుంచి ఒకరు**


కూనంనేని సాంబశివరావు



## తెలంగాణ అసెంబ్లీ సభ 14వ తేదీకి వాయిదా

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్9:

తెలంగాణ శాసనసభ సమావేశాలు 14వ తేదీకి వాయిదా పడ్డాయి. తొలి రోజు ఎమ్మెల్యేల ప్రమాణస్వీకార కార్యక్రమం ముగిసిన అనంతరం సభను 14వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ ప్రకటించారు. అదే రోజున స్పీకర్‌ను ఎన్నుకోనున్నారు. ఆ మరుసటి రోజు ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ తమిళిసై ప్రసంగించనున్నారు. తర్వాతి రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రవేశపెట్టి చర్చిస్తారు. ఆ తర్వాత సభ ఎన్ని రోజులు నిర్వహించాలనేది స్పీకర్ ఎన్నిక అనంతరం జరిగే బీఏసీలో నిర్ణయించనున్నారు.



## ఎమ్మెల్సీ పదవులకు పల్లా, కౌశిక్‌రెడ్డి, కడియం రాజీనామా

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్9:

ఎమ్మెల్సీ పదవులకు పలువురు బీఆర్ఎస్ నేతలు రాజీనామా చేశారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి, కడియం శ్రీహరి, పాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీలుగా నేడు రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా లేఖలను శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి అందజేశారు. వీరి రాజీనామాలను మండలి ఛైర్మన్ ఆమోదించారు. ఇటీవలే జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో వీరు ముగ్గురూ ఎమ్మెల్యేలుగా గెలిచిన విషయం తెలిసిందే. జనగామ, స్టేషన్ ఘన్‌పూర్, హుజూరాబాద్ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలుగా వీరు ఎన్నికయ్యారు. నిబంధనల ప్రకారం 15 రోజుల్లోపు ఏదో ఒక సభ్యత్వానికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో వారు ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేశారు. ఖాళీ అయిన ఈ స్థానాలకు ఎన్నికల కమిషన్ ఆరు నెలల్లో ఎన్నికలు నిర్వహిస్తుంది.

## రవాణా వ్యవస్థను గ్రామీణ ప్రాంతాలకు విస్తరిస్తాం : పొన్నం ప్రభాకర్

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్9:

రవాణా వ్యవస్థను అతి త్వరలో గ్రామీణ ప్రాంతాలకు విస్తరిస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీస కనెక్టివిటీని పెంచుతా మన్నారు. అందరూ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలని సూచించారు. సోనియాగాంధీ పుట్టినరోజు కానుకగా నేటి నుంచి మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం ప్రారంభిస్తున్నామని చెప్పారు. సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా గాంధీభవన్ వద్ద జరిగిన కార్యక్రమంలో మంత్రి పొన్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. రవాణా శాఖ మంత్రిగా తొలి కార్యక్రమం తనతో ప్రాంభమ వుతు న్నదని వెల్లడించారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం తరువాత ఉచిత బస్సు కార్యక్రమాన్ని సీఎం రేవంత్ ఆరంభిస్తారని చెప్పారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 33 జిల్లాల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయా ణం అమలవుతుందని తెలిపారు. అంతకుముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన క్యాబినెట్‌లోని మంత్రు లకు శాఖలు కేటాయించారు. డిప్యూటీ సీఎం భట్టివిక్ర మార్కకు కీలకమైన ఆర్థిక శాఖ అప్పగించగా, శ్రీధర్ బాబుకు ఐటీ, పరిశ్రమల శాఖ కేటాయించారు. మరో సీనియర్ నేత అయిన ఉత్తమ్ కుమార్ రెడ్డికి నీటిపారుదల శాఖ అప్పగించారు. ఇక హోం, పురపాలక, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖలను ముఖ్యమంత్రి తన వద్దే ఉంచుకున్నారు.



**మంత్రులు-శాఖలు**

**భట్టివిక్రమార్క- ఆర్థిక, విద్యుత్ శాఖ**

**ఉత్తమ్ కుమార్ రెడ్డి- నీటిపారుదల, పౌరసరఫరాలు**

**శ్రీధర్‌బాబు- ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాలు**

**దామోదర రాజనర్సింహ- వైద్య, ఆరోగ్యం, సైన్స్ అండ్ టెక్నాలజీ**

**కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి- రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ**

**తుమ్మల నాగేశ్వరరావు- వ్యవసాయం, చేనేత శాఖ**

**జూపల్లి కృష్ణారావు- ఎక్సైజ్, పర్యాటక శాఖ**

**పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి- రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖ**

**పొన్నం ప్రభాకర్- రవాణా, బీసీ సంక్షేమం**

**సీతక్క- మహిళా శిశు సంక్షేమం, పంచాయతీరాజ్**

**కొండా సురేఖ- అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ**

## ప్రభుత్వ సలహాదారులు ఔట్

### తొలగిస్తూ ఉత్తర్వులు ఇచ్చి ప్రభుత్వం

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్9:

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పలు మార్పులు వేగంగా చోటుచేసుకుంటున్నాయి. కేసీఆర్ ప్రభుత్వంలో ప్రభుత్వ సలహాదారులుగా ఉన్న ఏడుగురిని రేవంత్ ప్రభుత్వం తొలగించింది. ఈ మేరకు సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. వీరితో పాటు స్పెషల్ ఆఫీసర్లను కూడా రేవంత్ ప్రభుత్వం తొలగిస్తూ ఆదేశాలు జారీ చేసింది.రేవంత్ ప్రభుత్వం తొలగించింది వారిలో.. సీఎం ముఖ్య సలహాదారు సోమేశ్ కుమార్, ప్రభుత్వ ప్రధాన సలహాదారు రాజీవ్ శర్మ, .సాంస్కృతిక, దేవాదాయ సలహాదారు కేవీ రమణాచారి, ప్రభుత్వ ప్రధాన సలహాదారు చెన్నమనేని రమేష్, హోంశాఖ సలహాదారు అనురాగ్ శర్మ, ముస్లిం మైనారిటీ సంక్షేమ సలహాదారు ఏకే ఖాన్, అటవీ సంరక్షణ శాఖ ముఖ్య సలహాదారు శోభ, స్పెషల్ ఆఫీసర్ హోదాలో ఉన్నవారిలో ఇరిగేషన్ అడ్వైజర్ ఎస్కే జోషి, ఫైనాన్స్ డిపార్టుమెంట్ స్పెషల్ ఆఫీసర్లు జీఆం "రెడ్డి, శివశంకర్, ఆర్ అండ్ బీ శాఖ స్పెషల్ ఆఫీసర్లు సుధాకర్ తేజ, .ఇంధన సెక్టార్ స్పెషల్ ఆఫీసర్లు రాజేంద్ర ప్రసాద్ సింగ్, . ఉద్యాన శాఖ అడ్వైజర్ శ్రీనివాస్‌రావు ఉన్నారు. గత ప్రభుత్వ సలహాదారులతో పాటు స్పెషల్ ఆఫీసర్ హోదాలో ఉన్న అధికారుల నియామకాలను రద్దు చేస్తూ సీఎస్ తాజాగా ఉత్తర్వులు జారీచేయడంతో వీరంతా ఇప్పుడు ఇంటిదారి పట్టనున్నారు. వీరి స్థానంలో ప్రొఫెసర్ కోదండరామ్, మరికొంత మంది అధికారులను ప్రభుత్వ ప్రధాన సలహాదారుగా నియమించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

## ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి భేటీ

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్ 9:

రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, ఆదాయ, వ్యయం, రాష్ట్ర అప్పుల గురించి భట్టి విక్రమార్కకి వివరించిన ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి కే రామకృష్ణారావు. సంపద సృష్టించడం సృష్టించిన సంపద ప్రజలకు పంచడం కోసం ఆర్థిక శాఖ అధికారులు ఆదాయ వనరుల అన్వేషణ కోసం తమ మేధస్సును ఉపయోగించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ప్రభుత్వ విజయం ఆర్థిక శాఖ పైన ఆధారపడి ఉంటుందనీ, కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు, అభయ హస్తం మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలు నెరవేర్చడానికి ఆదాయాన్ని పెంచుకోవడం కోసం అధికారులు మనస్ఫూర్తిగా పనిచేయాలని అన్నారు. ఉద్యోగస్తుల్లా కాకుండా ఈ రాష్ట్ర అభివృద్ధికి పనిచేస్తున్నామన్న కమిట్మెంట్ తో మనస్ఫూర్తిగా విధులు నిర్వర్తించడం వల్ల రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరుతాయి. ప్రభుత్వ విజయానికి దోహదపడిన వారు అవుతారని తెలిపారు.

తెలంగాణ రాష్ట్రం ఐదున్నర లక్షల కోట్ల అప్పుల్లో ఉన్నది. అయినప్పటికీ చాలెంజ్ గా ఈ శాఖకు మంత్రిగా బాధ్యతలు తీసుకున్నానని తెలిపారు. అనేక సవాళ్ళను అధిగమిస్తూ రాష్ట్ర ఆర్థిక పురోగతిని మనందరం కలిసికట్టుగా సాధిద్దాం. రాష్ట్రంలో తన పాదయాత్ర చేసిన సందర్భంగా అన్ని వర్గాల ప్రజలు చెప్పుకున్న బాధలు విన్న తర్వాత తెచ్చుకున్న తెలంగాణకు అర్థం లేదని భావించి వారి సమస్యలను పరిష్కరించడానికి ఆరు గ్యారెంటీలు అభయహస్తం మేనిఫెస్టోలో హామీలను ప్రకటించామని అన్నారు. ఇండ్లు లేక కొందరు, కొలువులు లేక నిరుద్యోగులు, ఉన్నత చదువులు చదివించలేక విద్యార్థుల తల్లిదండ్రులు, ఉన్నత చదువులు చదివిన కొలువులు రాకపోవడంతో పెళ్లిళ్లలో క్యాటరింగ్ సప్లయర్స్ గా వెళ్లి పనిచేస్తున్న యువత దుస్థితిని పాదయాత్రలో చూశానని తెలిపారు. ఉచితాలు ప్రజలకు ప్రభుత్వాలు ఫ్రీగా ఇవ్వడం లేదు. హ్యూమన్ రిసోర్స్ పైన ఇన్వెస్ట్ చేస్తున్నామని భావించాలి

హ్యూమన్ రిసోర్స్ ను బలోపేతం చేసుకోవడం వల్ల జీఏడి పెరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే రెండు గ్యారెంటీలను అమలు చేశామని అన్నారు. మహిళా సాధికారతకు తొలి అడుగుగా మహాలక్ష్మి పథకం ప్రారంభించి అందులో భాగంగా రాష్ట్రంలోని మహిళలందరికీ తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యాన్ని కల్పించామని తెలిపారు. ఆరోగ్య తెలంగాణగా ఈ రాష్ట్రం ఉండాలని ప్రజలకు మెరుగైన కార్పొరేట్ వైద్య సేవలు అందించేందుకు రాజీవ్ ఆరోగ్యశ్రీ సాయాన్ని 10 లక్షల రూపాయలకు పెంచి నేటి నుంచి అమలు చేస్తున్నాం మిగతా గ్యారెంటీలు కాంగ్రెస్ పార్టీ అభయహస్తం మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలు నెరవేర్చడానికి ఆదాయ వనరులను సమకూర్చుకునే దిశగా అధికార యంత్రాంగం పనిచేయాలని దశ దిశ నిర్దేశం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్థిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావు, సెక్రటరీ టి కె. శ్రీదేవి, జాయింట్ సెక్రటరీలు కృష్ణ భాస్కర్, కే హరిత, అడిషనల్ సెక్రటరీ ఆర్ రవి, వివిధ శాఖల ఉన్నత అధికారులు ఉన్నారు. ఆర్థిక శాఖలో పనిచేస్తున్న ఉన్నతాధికారులు సిబ్బందిని స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కకి పరిచయం చేశారు.

## బిఆర్ఎస్ శాసనసభాపక్ష నేతగా కెసిఆర్

### ఏకగ్రీవంగా ఎన్నకున్న ఎమ్మెల్యేలు

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్9:

బీఆర్ఎస్ ఎల్పీ నేతగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికయ్యారు. శనివారం బీఆర్ఎస్ పీపీ నేత కేశవరావు అధ్యక్షతన జరిగిన బీఆర్ఎస్ ఎల్పీ సమావేశంలో కేసీఆర్‌ను బీఆర్ఎస్ఎల్పీ నేతగా ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీఆర్ఎస్ ఎల్పీ నేతగా కేసీఆర్ పేరును మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రతిపాదించగా.. మాజీ మంత్రులు కడియం శ్రీహరి, తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆమోదించారు. శాసనసభాపక్షం మిగతా కమిటీని ఎంపిక చేసే బాధ్యతను కేసీఆర్‌కు అప్పగిస్తూ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించింది. కాగా... ఈ సమావేశానికి మాజీ మంత్రి కేటీఆర్ , పద్మారావు హాజరుకాలేదు. తుంటి ఎముక విరిగి యశోదా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కేసీఆర్ వెంట కేటీఆర్ ఉండగా.. పద్మారావు దైవ దర్శనం నిమిత్తం వేరే రాష్ట్రానికి వెళ్లడంతో సమావేశానికి గైర్హాజరయ్యారు. బీఆర్ఎస్ ఎల్పీ సమావేశం ముగిసిన అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి బయలుదేరారు.

## ప్రోటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్

### రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్9:

తెలంగాణ అసెంబ్లీ ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ ఓవైసీ ప్రమాణ స్వీకారం చేశారు. శనివారం ఉదయం రాజ్‌భవన్‌లో అక్బరుద్దీన్‌తో గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, మంత్రులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. మరోవైపు ఈరోజు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఉదయం 11 గంటలకు ప్రారంభం అయ్యాయి. కొత్త ఎమ్మెల్యేలతో ప్రోటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. ఈ సారి అసెంబ్లీకి కొత్తగా 51 మంది ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఎన్నికైన ప్రతీ ఎమ్మెల్యే గెలిచిన పత్రం రెండు కాపీల జిరాక్స్, రెండు ఫోటోలు తేవాలని అసెంబ్లీ సెక్రెటరీ ఆదేశాలు జారీ చేశారు. అక్బరుద్దీన్ ఓవైసీ ప్రోటెం స్పీకర్‌గా ఎన్నిక వల్ల బీజేపీ అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించింది. ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం తరువాత స్పీకర్ ఎన్నిక నోటిఫికేషన్ వెలువడనుంది.



## అమరవీరుల స్తూపం వద్ద బీఆర్ఎస్ నేతల నివాళి

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్9:

గన్‌పార్క్‌లోని అమరవీరుల స్తూపం వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అమరులకు నివాళులర్పించారు. శనివారం ఉదయం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యేలు హరీశ్ రావు, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మల్లారెడ్డి సహా కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ సందర్భంగా బీఆఎస్ఎల్పీ నేతగా పార్టీ అధినేత కేసీఆర్‌ను ఎన్నుకున్నారు. అనంతరం అసెంబ్లీ సమావేశానికి బయల్దేరారు. ఈ క్రమంలో అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ కోసం ప్రాణాలు త్యాగం చేసిన అమరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరులకు జోహార్లు.., జై తెలంగాణ నినాదాలతో హోరెత్తించారు. అనంతరం శాసనసభకు చేరుకున్నారు. బీఆర్ఎస్ ఎల్పీ నేతగా కేసీఆర్‌ను ఎన్నికున్నట్లు తీర్మానాన్ని స్పీకర్, అసెంబ్లీ కార్యదర్శికి అందిచనున్నారు. కాగా, కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ మరికాసేపట్లో ప్రమాణం చేయించనున్నారు.

## ఎమ్మెల్యేలుగా ప్రమాణం చేసిన సిఎం రేవంత్, డిప్యూటీ సిఎం భట్టి


నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్9:

తెలంగాణ మూడో శాసన సభ సమావేశాలు ప్రారంభమయ్యాయి. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ ప్రమాణం చేయించారు. తొలుత సీఎం రేవంత్ రెడ్డి ప్రమాణం చేశారు. అనంతరం ఆయన స్పీకర్‌ను కలిశారు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, దామోదర రాజనర్సింహ, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు ప్రమాణం చేశారు. తర్వాత కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో అసదుద్దీన్ ప్రమాణ స్వీకారం చేయించారు. కాగా, బీజేపీ ఎమ్మెల్యేలు సభకు గైర్హాజరయ్యారు.

## గవర్నర్‌కు బిజెపి ఎమ్మెల్యేలు ఫిర్యాదు

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్9:

గవర్నర్ సెక్రటరీ సురేంద్ర మోహన్‌తో బీజేపీ ఎమ్మెల్యేలు భేటీ అయ్యారు. గవర్నర్ అందుబాటులో లేకపోవడంతో శనివారం రాజ్‌భవన్‌లో గవర్నర్ సెక్రెటరీని ఎమ్మెల్యేలు కలిశారు. ఈ సందర్భంగా ప్రొటెం స్పీకర్ నియమాకంపై గవర్నర్ సెక్రెటరీకి కమలం పార్టీ ఎమ్మెల్యేలు ఫిర్యాదు చేశారు. సీనియర్‌ను కాకుండా ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్‌ను నియమించటాన్ని బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ప్రోటైం స్పీకర్ ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ ఉండటంతో ప్రమాణ స్వీకారానికి బీజేపీ ఎమ్మెల్యేలు దూరంగా ఉన్నారు. ఎంఐఎం రజాకార్ల పార్టీ అని తెలంగాణలో రజాకారులు చేసిన ఆకృత్యాలను భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యేలు గుర్తుచేస్తున్నారు.




## ప్రమాణస్వీకారం చేయని 18 మంది ఎంఎల్ఎలు

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్9:

తెలంగాణ మూడో అసెంబ్లీ కొలువుదీరిన సంగతి తెలిసిందే. 119 మంది ఎమ్మెల్యేలకు గానూ 99 మంది ఎమ్మెల్యేలు ఇవాళ ప్రమాణస్వీకారం చేశారు. మరో 18 మంది ఎమ్మెల్యేలు ప్రమాణస్వీకారం చేయలేదు. ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ సభ్యులచే ఎమ్మెల్యేలుగా ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణస్వీకారం చేయని వారిలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కేసీఆర్, మహేశ్వర్ రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, ధన్‌పాల్ సూర్యనారాయణ, కడియం శ్రీహరి, కేటీఆర్, వెంకట రమణారెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, పద్మారావు, పైడి రాకేశ్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, పాల్వాయి హరీశ్ బాబు, పాయల్ శంకర్, రామారావు పవార్, రాజాసింగ్ ఉన్నారు.


వెలుగు నిఘా
RNI.NO: TELTEL/2022/83790
ప్రజల కోసం.. ప్రజా నేస్తం.. తెలుగు దినపత్రిక
ఆదివారం
10, డిసెంబర్ 2023

Follow:
@velugunigha



# చిరంజీవి, త్రిషపై పరువునష్టం దావా..

**కోలీవుడ్ స్టార్ హీరోయిన్** త్రిష తమిళ నటుడు మన్సూర్ ఆలీ ఖాన్ క్షమాపణలు చెప్పిన విషయం తెలిసిందే. త్రిషపై ఇటీవలే ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలు చిత్ర పరిశ్రమలో తీవ్ర దుమారం రేగాయి. ఆయన వ్యాఖ్యలపై సినీలోకం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ విషయంలో తమిళ, టాలీవుడ్ చిత్ర ప్రముఖులు త్రిషకు అండగా నిలిచారు. ఆయనపై కఠిన చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. అయినప్పటికీ ఆయన మాత్రం క్షమాపణలు చెప్పేదే లేదని తేల్చి చెప్పారు. అయితే, పరిస్థితి తీవ్రత నేపథ్యంలో తాజాగా త్రిషపై చేసిన వ్యాఖ్యల విషయంలో ఆయన వెనక్కి తగ్గారు. ఈ మేరకు త్రిషకు బహిరంగ క్షమాపణలు చెప్పారు. అయితే ఈ పంచాయితీ మళ్లీ మొదటికొచ్చింది. ఈ వివాదం మగి సింది.. అంతా అయిపోయింది అనుకుంటున్న సమయం లో మరోసారి ఈ గొడవ కొత్త రూపం సంతరించుకుంది. త్రిషకు బహిరంగ క్షమాపణలు చెప్పిన మరుసటి రోజు మన్సూర్ ఆలీ ఖాన్ మీడియా ముందు మాట్లాడుతూ.. త్రిషకు, ఖుష్బూ, చిరంజీవిలకు పరువునష్టం కింద నోటీ సులు పంపిస్తున్నానంటూ ప్రకటించిన విషయం తెలి సిందే. చెప్పినట్లుగానే.. త్రిషకు, ఖుష్బూ, చిరంజీవిలపై శుక్రవారం మద్రాస్ హైకోర్టులో పరువు నష్టం దావా వేశారు. తన లాయర్ ధనంజయన్ ద్వారా కోటి నష్ట పరిహారం చెల్లించాలని పిటిషన్‌లో కోరారు. ఇక ఈ పిటిషన్‌లో వీడియో మొత్తం చూడకుండా తన పరువుకు భంగం కలిగించారని మన్సూర్ అలీఖాన్ పేర్కొన్నాడు. ఈ కేసు డిసెంబర్ 11న మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సతీష్ కుమార్ ధర్మాసనం ముందు విచారణకు రానుంది. రీసెంట్‌గా ఒక ఇంటర్వ్యూలో



పాల్గొన్న తమిళ నటుడు మన్సూర్ అలీ ఖాన్ 'లియో' మూవీపై మాట్లా డుతూ.. లియో చిత్రంలో త్రిష నటిస్తున్నారని నాకు తెలిసింది. నేను కూడా ఈ సినిమాలో నటిస్తున్న అయితే త్రిషతో నేను చేసే సన్నివేశాలలో ఒక్క సన్నివేశం అయినా బెడ్‌రూమ్ సీన్ ఉంటుందని అనుకున్నా. నా మునుపటి సినిమాల లాగానే ఈ సినిమాలో కూడా త్రిషను బెడ్రూమ్‌కి తీసుకెళ్లవచ్చని అనుకున్నాను. కానీ అలా జరగలేదు. నేను ఇంతకు ముందు చాలా సినిమాల్లో చాలా రేప్ సీన్లు చేశాను.

# ఆయన ప్రత్యేకమైన వ్యక్తి

**అభిమానులతో పాటు** నేను కూడా 'గుంటూరు కారం' సినిమాకోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. అందరి ఎదురు చూపులకూ సరైన సమాధానం ఇచ్చే సినిమా 'గుంటూరుకారం' అని అందాలభామ మీనాక్షిచౌదరి అంటున్నది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ 'గుంటూరు కారం' సినిమా గురించి ఆసక్తికరంగా మాట్లాడింది. 'సూపర్‌స్టార్‌తో సినిమా ఛాన్స్ రాగానే నా ఆనందానికి అవధులు లేవు. తొలిరోజు చాలా టెన్షన్ పడ్డాను. పైగా ఫస్ట్‌డే ఫస్ట్ షాట్ ఆయనతోనే చేశాను. నా భయాన్ని గమనించి, 'ఎందుకు టెన్షన్ పడుతున్నావు. కూల్‌గా ఉండు.. కావాలంటే కాసేపు టైమ్ తీస్కో.. ఏం కాదు..' అంటూ ధైర్యం చెప్పారు. స్నేహపూర్వకమైన ఆయన ప్రవర్తన నాలో భయాన్ని పోగొట్టేసింది. నిజంగా మహేశ్ లాంటి వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారు. ఆయన ఫ్యామిలీపర్సన్. మంచి వ్యక్తి.. ప్రత్యేకమైన వ్యక్తి. ప్రతిఒక్కరినీ గౌరవిస్తారు. అందుకే ఆ స్థాయిలో ఉన్నారు' అంటూ పొగడ్తలతో ముంచెత్తింది మీనాక్షి చౌదరి. 'గుంటూరుకారం' సంక్రాంతికి విడుదల కానున్న విషయం తెలిసిందే.





# రజనీ 170 సినిమా టైటిల్ ఆయన పుట్టినరోజే లాంచ్?

**జైలర్ వంటి** బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత సూపర్‌స్టార్ రజినీకాంత్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడు. ఇప్పటికే తలైవా 170తో రజినీ బిజీగా ఉన్నాడని తెలిసిందే. జై భీమ్ ఫేం టీజే జ్ఞానవేల్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుబాస్కరన్ నిర్మిస్తున్న ఈ మూవీలో బాలీవుడ్ మెగా స్టార్ అమితాబ్ బచ్చన్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. తాజాగా ఈ సినిమా నుంచి ఒక సాలిడ్ న్యూస్ బయటకు వచ్చింది. ఈ సినిమా టైటిల్‌ను రజినీకాంత్ పుట్టినరోజు సందర్భంగా డిసెంబర్ 12న లాంఛ్ చేయనున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. యథార్థ సంఘటనల ఆధారంగా అల్లుకున్న ఆసక్తికర కథాంశంతో ఈ చిత్రం రూపొందుతోంది. ఇందులో రజనీ బూటకపు ఎన్‌కౌంటర్లకు వ్యతిరేకంగా పోరాడే పోలీసు అధికారిగా కనిపించనున్నట్లు సమాచారం. ఈ మూవీలో గురు ఫేం రితికా సింగ్ వన్ ఆఫ్ ది ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోందగా.. ఈ చిత్రంలో రానా దగ్గుబాటి, ఫహద్ ఫాసిల్, మంజు వారియర్, దుషారా విజయన్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తలైవా 170 మూవీ 2024లో థియేటర్లలో సందడి చేయనుంది. జైభీమ్ లాంటి సామాజిక సందేశాన్ని అద్భుతంగా ఆవిష్కరించిన జ్ఞానవేల్ సిల్వర్ స్క్రీన్‌పై తలైవాను ఎలా చూపించబోతున్నాడని ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్నారు సినీ జనాలు. రజినీకాంత్ మరోవైపు కూతురు ఐశ్వర్య రజినీకాంత్ దర్శకత్వంలో లాల్‌సలామ్‌లో కూడా నటిస్తుండగా.. షూటింగ్ పూర్తయింది. ఈ మూవీ పొంగళ్ 2024 కానుకగా విడుదల కానుంది. రజినీకాంత్ దీంతోపాటు స్టార్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో తలైవా 171 కు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఖైదీ, విక్రమ్ లాంటి బ్లాక్ బస్టర్ చిత్రాలను ఇండస్ట్రీకి అందించిన లోకేశ్ కనగరాజ్-రజినీకాంత్ కాంబోలో రాబోతున్న ఈ సినిమా ఎలా ఉండబోతుందోనని అంతా ఎక్జయిటింగ్‌గా చర్చించుకుంటున్నారు.